ప్రకాశం జిల్లా తేదీ:14.02.2024

**జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పటిషట్మైన పర్ణాళికను రూపొందించాలి: ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీ ఏ.ఎస్ దినేష్ కుమార్ ఐఏఎస్ గారు.**

**జిల్లాలో మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు.**

జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేలా అవసరమైన అన్నీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారు జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ గారు జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డిలతో కలిసి మత్తు పదార్థాల నివారణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంపై.. జిల్లాస్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెకటర్ గారు మాట్లాడుతూ జిల్లాలో మాదక దర్వ్యాల వాడకాన్ని, రవాణాను అరికటట్డానికి ఒక పటిషట్మైన పర్ణాళికను రూపొందించాలని సూచించారు. వీటి బారిన పడితే యువత జీవితాలు నాశనం అవుతాయని, అందువల్ల వీటి వినియోగంవల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకాన్ని అరికట్టుటకు అవసరమైన అన్నీ చర్యలు చేపట్టాలని, మత్తు పదార్థాలు, మాదక దర్వ్యాల వినియోగం వల్ల కలిగే దుషప్రిణామాల పట్ల పర్జల్లో సంపూర్ణ అవగాహన కల్పించడమే వీటి నియంతర్ణకు మేలైన మారగ్మని సప్ష్టం చేశారు. జిల్లాలోని అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో డి అడిక్షన్ సెంటర్ ఉండేలా చర్యలు తీసువాలన్నారు. మద్యానికి బానిస అయినవారికి, ఆ అలవాటును మాన్పించడానికి పరివరత్న శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. వీటిపై నియంత్రణ పక్కాగా ఉండాలని, విద్యా సంస్థలలో అధిక సంఖ్యలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. విద్యా శాఖ కీలక పాత్ర పోషించి యువత చెడు మార్గాలు పట్టకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఎక్కువ మంది కార్మికులు పనిచేసే ప్రదేశాల్లో, గుర్తించిన హాట్ స్పాట్ ప్రదేశాల్లో గంజాయి వంటి మాదక ద్రవ్యాల రవాణా పై నిఘా ఉండాలని, మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణా తదితర ఏ రూపంలో ఉన్న తీవ్రమైన నేరంగా పరిగణించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం, నిఘా ఉందనే విషయం ప్రతి ఒక్కరికీ తెలియాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. చెక్ పోస్టుల వద్ద పటిష్టమైన నిఘా ఉండాలని కలెక్టర్ గారు అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి కళాశాలలో మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీలు పటిష్టంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వచ్చే వలస కార్మికులు గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను ఫ్యాక్టరీల్లోకి అక్రమంగా తరలించుట, సేవించడం వంటివి జరగకుండా యజమానులు లేదా ప్రతినిధులు తప్పక తనిఖీ చేసేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ట్రామాడాల్ టాబ్లెట్స్ లేదా ఇంజెక్షన్ల వాడకాన్ని డ్రగ్ కంట్రోల్ అధికారులు తరచూ పర్యవేక్షించాలని, వాటి వినియోగంలో వైద్యుల ప్రిస్క్రిప్షన్

తప్పనిసరిగా ఉండేలా చూడాలని, మత్తు పదార్థాల వినియోగం నియంత్రించే డీ- ఎడిక్షన్ కేంద్రాలు, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. రవాణా వ్యవస్థ పై నిఘా ఉందని, జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల సహకారంతో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎవరైనా మాదకద్రవ్యాలను రవాణా చేసినా, కల్గి ఉన్న, సేవించినా చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వరరావు, సెబ్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీ రవి కుమార్, డీటీసీ శ్రీమతి సుశీల, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీ లక్ష్మా నాయక్, రిమ్స్ సూపరింటెండెంట్ డా.భగవాన్ నాయక్, వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, డ్రగ్ కంట్రోల్, విద్యాశాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





